సూర్య
17వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శనివారం 18, నవంబర్ 2023 పేజీలు - 8

# ఆండాలమ్మ ఊంజల్ సేవా ఉత్సవం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాల తో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు. శుక్రవారం వివిధ కైంకర్యాల్లో వచ్చిన ఆదాయం.19,23,275.

# తండాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

## భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

బీబీనగర్,మేజర్,న్యూస్ః తండాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని జంపల్లి, నీలతండా, చోక్లాతండా, పెద్దపలుగుతండా, బొడ్కాతండా,గుర్రలదండి గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.బీఆర్ఎస్‌కు చెందిన జంపల్లి ఎంపీటీసీ వాణివీరునాయక్‌తో పాటు 100 మంది యువకులు కాంగ్రెస్‌లో చేరారు.వారిని కుంభం పార్టీ కండువ కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా కుంభం మాట్లాడుతూ నియోజకవర్గా ప్రజలు అడుగడుగున నీరాజనం పలుకుతున్నారని యువకుల చే రికలతో మరింత ఉత్సాహం పెరిగిందని అన్నారు.10 సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ అభివృద్ధిలో శూన్యమని అన్నారు.కేవలం కుటుంబ పాలన మాత్రం కొనసాగించారని తెలిపారు.తెలంగాణ వస్తే పేదల బతుకులలో వెలుగులు వస్తాయని భావించి ప్రజలకు నిరాశ కలిగిందని అన్నారు.బీఆర్ఎస్ ఎన్నికల ముందు చేసిన హామీలను తుంగలో తొక్కిందని మండిపడ్డారు.కాంగ్రెస్ హయంలోనే రాష్ట్రం అభివృద్ధి సాధించిందని అన్నారు.మరోసారి బీఆర్ఎస్ మాటలు నమ్మె పరిస్థితలో ప్రజలు లేరని బీఆర్ఎస్‌ను బొందలో పెట్టడానికి సిద్దంగా ఉన్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ప్రజల ఆశీర్వదంతో భువనగిరి ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగరబోతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పి మాజీ చైర్మన్ కసిరెడ్డి నారాయణ రెడ్డి,మండల అధ్యక్షుడు సురకంటి సత్తి రెడ్డి,నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్,చెరుకు అచ్చయ్య గౌడ్,మాజీ జెడ్పిటీసీ సందిగారి బస్వయ్య,పంజాల వెంకటేష్,తాళ్ల శ్రీనివాస్,రాజేందర్ నాయక్,సతీష్ నాయక్,గోపి నాయక్,రాములు నాయక్,తదితరులు పాల్గొన్నారు.

### కెసిఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను

# బీఆర్ఎస్ యువజన నాయకులు ప్రజలకు వివరించాలి

## - బీఆర్ఎస్ మునుగోడు అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు దేశానికి దిక్సూచిలా ఉన్నాయని, కెసిఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను చౌటుప్పల్ మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో ప్రజలకు, భీఆర్ ఎస్ యువజన విభాగం నాయకులు వివరించాలని, మునుగోడు భీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం చౌటుప్పల్ పురపాలక పరిధిలోని జయశ్రీ ఫంక్షన్ హాల్‌లో, చౌటుప్పల్ మున్సిపాలిటీ భీఆర్ఎస్ యువ సమ్మేళనం తొర్పునూరి నరసింహ అధ్యక్షతన నిర్వహించారు. ఈ యువ సమ్మేళనంలో పాల్గొన్న మునుగోడు భీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ మునుగోడులో గత పాలకులు 60 ఏళ్లలో చేయని అభివృద్ధిని, మునుగోడు ప్రజలు నన్ను ఆశీర్వదించి శాసనసభ్యుడిగా ఎన్నుకోవడంతో నియోజక వర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు మురికి కాలువలు, ఇంటింటికి మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరుతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి జరగాలంటే ఈ నియోజకవర్గంలోని ఇంకా మిగిలి ఉన్న పనులు పూర్తి కావాలంటే మరల మునుగోడు గడ్డపై భీఆర్ఎస్ జండా ఎగరడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుండెబోయిన వెంకటేష్ యాదవ్, సహాయ కార్యదర్శి చెవగోని వెంకటేష్ గౌడ్, గ్రంధాలయ చైర్మన్ ఉడుగు మల్లేష్ గౌడ్, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ యువజన విభాగం ఉపాధ్యక్షులు మున్నా, ప్రధాన కార్యదర్శులు కానుగు శివకుమార్, గంట నరేందర్ సాగర్, సుర్వి బాలరాజ్ గౌడ్, సంగిశెట్టి శివ, చెవగొని మహేష్ గౌడ్ అధిక సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గెలుపు కోసం సతీమణి సబిత వెంకట్ రెడ్డి విస్తృత ప్రచారం



నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : నలగొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి సబిత వెంకట్ రెడ్డి,కూతురు శ్రీనిధిలు మంగళవారం నల్గొండ పట్టణంలోని 31,32 వార్డులలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి మహిళలకు బొట్టు పెట్టి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ స్కీమ్ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నల్గొండ నియోజకవర్గ అభివృద్ధికి గతంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టాడని అన్నారు.కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం ఆరు గ్యారెంటీ స్కీములను అమలు చేసిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందుతాయని, నల్గొండ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన మంత్రి పదవిని కూడా త్యాగం చేశాడని అన్నారు. ఎమ్మెల్యేగా మరోసారి గెలిపిస్తే ప్రజలకు పార్టీలకతంగా సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. కోమటిరెడ్డి నిరంతరం పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడే వ్యక్తి అని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో 31వ వార్డు కౌన్సిలర్ ఖయ్యూం బేగ్, కౌన్సిలర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కేసాని కవిత, దుబ్బ రూప, వంగాల సుమతి అనిల్ రెడ్డి, జూలకంటి స్వాతి సైదిరెడ్డి, నంద్యాల మౌనిక, గాదె ఉమారాణి, రఫీ, ముజ్జు, అఖిల్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసే కమ్యూనిస్టులను చట్ట సభలకు పంపాలి

## చెరుపల్లి సీతారాములు సిపియం కేంద్ర కమిటి సభ్యులు




రామన్నపేట, మేజర్‌న్యూస్ : నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసే కమ్యూనిస్టులను చట్ట సభలకు పంపాలని, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. శుక్రవారం మండలంలో సిపియం అభ్యర్థి బొజ్జ చిన వెంకులు ప్రచార పర్యటన కొమ్మాయిగూడంలో ప్రారంభమయి పలు గ్రామాలు ప్రచారం నిర్వహించారు. వెల్లంకి గ్రామంలో జరిగిన ప్రచారానికి హాజరైన చెరుపల్లి సీతారాములు మాట్లాడారు. నిత్యం ప్రజల పక్షం నిలిచి ప్రజా పోరాటాలు చేసే కమ్యూనిస్టులను గెలిపిస్తే చట్ట సభల్లో పోరాటం చేస్తామన్నారు. రాజకీయాలను వ్యాపారంగా మార్చి కలుషితం చేసిన బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజేపి పార్టీలను ఓడించాలని ఆయన అన్నారు. రామన్నపేట ప్రాంతంలో రైతులకు సాగునీరు కోసం అనేక దశాబ్దాలుగా పోరాటం జరుగుతున్న అనేక మంది పాలకులు మారుతున్న ఇప్పటికీ ఎక్కడ వేసిన గొంగడి అలాగే ఉంది ధర్మారెడ్డి పిలాయిపల్లి కాలువలో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం అందలేదని, కాలువలు పూర్తయి నీరందలేదని, రామన్నపేట ప్రభుత్వాసుపత్రి 100 పడుకలుగా మారుస్తామని హామీలే తప్ప అమలుకు నోచుకోలేదని, మూసి గత దశాబ్దాలుగా శిథిలావస్థకు చేరిన ఆధునికీకరణకు నిధులు కేటాయించలేదని. పాత నియోజక వర్గ కేంద్రమైన రామన్నపేట అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నది సిపిఎం అభ్యర్థిని గెలిపిస్తే శాసనసభలో ప్రజా సమస్యలపై గొంతెత్తి మాట్లాడడానికి అవకాశం ఉంటుందని చెరుపల్లి సీతారాములు అన్నారు.

మిగతా 2లో

# కుంభం అనిల్ కుమార్ రెడ్డి కోసం కుంభం శ్రీ రాంరెడ్డి ప్రచారం



భువనగిరి, మేజర్‌న్యూస్ : తండ్రి కుంభం అనిల్ కుమార్‌రెడ్డి కోసం తనయుడు కుంభం శ్రీ రాంరెడ్డి భువనగిరి పట్టణంలోని 8వ వార్డులో సిపిఐ నాయకులతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని జంఖానగూడెం, సీతానగర్, రామ్‌నగర్ ప్రాంతాలలోని ఇంటింటికి తిరిగి మాటలాడుతు కాంగ్రేస్ పార్టీ ప్రకటించిన "ఆరు గ్యారంటి "పథకాలను ప్రచారం చేస్తు, అధికారంలోకి రాగానే అమలు చేయడం జరుగుతుందని,అందకు భువనగిరి నియోజకవర్గ కాంగ్రేస్ ఎమ్మెల్యే అభ్యర్ది కుంభం అనిల్ కుమార్‌రెడ్డిని భారి మోజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రేస్ పార్టీ గుర్తు చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రజలకు అందుబాటులో ఉండడని, బీఆర్ఎస్ ప్రభుత్వం గత 9 సంవత్సరాలుగా మోస పూరిత మాటలాతో ప్రజలను మభ్యపెట్టిందని,యువత జీవితాలతో ఆటలాడుకుంటుందని తెల్పారు. విద్యార్దుల, యువకుల జీవితాలకు కాంగ్రేస్ పార్టీ పూర్తి భరోసా ఇస్తుందని తెల్పారు. ఈ కార్యక్రమములో కాంగ్రేస్ సీనియర్ నాయకులు ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపాల్ చైర్మన్ బర్రె జహంగీర్, సిపిఐ నాయకులు ఎండి ఇమ్రాన్, శోభన్ బాబు తదితరులు పాల్గోన్నారు.

# మునుగోడులో కూసుకుంట్ల గెలుపు కోసం తన వంతు శాయశక్తుల కృషి చేస్తా

## పాల్వాయి స్రవంతి





చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి కెసిఆర్ చేస్తున్న అభివృద్ధిలో పాలుపంచుకోవాలని భీఆర్ఎస్ పార్టీ లో చేరానని పాల్వాయి స్రవంతి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థన్ నారాయణపురం మండలంలోని సర్వేలు గ్రామం లో ప్రచారంలో పాల్గొనడానికి వెళ్లే ముందు చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలోని ఆందోల్ మైసమ్మ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు ,ప్రచారం వాహనానికి పూజలు చేసి తన ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాల్వాయి స్రవంతి విలేకరులతో మాట్లాడుతూ సోదరులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపుకు కృషి చేస్తానని తెలిపారు. మునుగోడు నియోజకవర్గంలో డబ్బుల సంచులతో వచ్చే వారికి ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కుమారుడు కూసుకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, చౌటుప్పల్ మండల భీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్, దండు మల్కాపురం గ్రామ సర్పంచ్ వెల్వర్తి యాదగిరి, జిల్లా కార్మిక సంఘం నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి, మండల నాయకులు బాలరాజ్ కుర్మా, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలలో

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఎంపిక



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలకు చెందిన విద్యార్థినిలు రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీల కు ఎంపికయ్యారు. ఈనెల 15న నడిగూడెంలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన ఎన్.అక్షయ అండర్ -17, ఈ.ఐశ్వర్య అండర్ -14 కేటగి రీలలో గద్వాల్‌లో జరిగే రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్.రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు కవిత, అధ్యాపకులు వారిని అభినందించారు.

# మరో మారు కిషోర్‌ను గెలిపిస్తే మరింత అభివృద్ధి

## గాదరి సతీమణి కమల, జడ్పిటిసి గుజ్జ దీపిక



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : గత రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న గాదరి కిషోర్ కుమార్ ను మరోమారు గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తడని గాదరి కిషోర్ సతీమణి గాదరి కమల, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావులు ప్రజలను కోరినారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తుంగతుర్తి మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు పై ఇంటింటికి తిరుగుతూ బొట్టు పెట్టి బిఆర్ఎస్ ప్రభుత్వం మానీ పేస్టోలో చేపట్టిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేసి గాదరి కిషోర్ ను మూడవసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటివరకు నియోజకవర్గ స్థాయిలో అభివృద్ధి జరిగిందని 2023 బిఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో ప్రకారంగా మరింత అభివృద్ధి జరగాలంటే గాదరి కిషోర్ కుమార్‌ని ఎమ్మెల్యేగా కారు గుర్తుపై ఓటు వేసి3 వ సారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరినారు. ప్రచార కార్యక్రమంలో ఎంపీపీ గుండ గాని కవితా రాములు గౌడ్, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, మట్టి పల్లి కవిత, పులుసు వెంకటనారాయణ గౌడ్, యాకు నాయక్, శ్రీనివాస్, సర్పంచులు ఎంపీటీసీలు మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఆరోగ్య లక్ష్మి భోజనం

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ఐసిడిఎస్ సూపర్వైజర్ యశోద, పద్మ ఆధ్వర్యంలో మర్రిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు నిర్వహించుకున్న గర్భిణీల కు శుక్రవారం ఆరోగ్య లక్ష్మీ పథకం కింద భోజనాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వైద్యాధికారి డాక్టర్ దీపక్ మాట్లాడుతూ పౌష్టిక ఆహారంతోనే తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని ఆయన తెలిపారు. బరువు తక్కువగా ఉన్న చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు.

# పల్లెల్లో అభివృద్ధి బీఆర్ఎస్కే సాధ్యం

## నల్లమోతు భాస్కరరావు



వేములపల్లి, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత పల్లెల్లో ఎంతో పురోభివృద్ధి సాధించామని, అది ఒక్క బిఆర్ఎస్ కే సాధ్యమని మిర్యాలగూడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం వేములపల్లి మండలంలోని మొల్కపట్నం, సల్కునూరు, మంగాపురం తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ ప్రగతి యాత్ర జరిగింది. ఆయా గ్రామాల మహిళలు, యువతీయువకులు, ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి. వీధుల్లో బారులు తీరారు. పలువులు గ్రామాల్లో దేవాయాలు, బొడ్రాయి వద్ద ఎమ్మెల్యే గారు ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్ రావు మాట్లాడుతూ గత పదేళ్ళుగా కష్టపడి గ్రామాలను ఎంతగా అభివృద్ధి చేసామన్నారు. ఇదే అభివృద్ధిని కొనసాగించడానికి ప్రజలు తనకు అండగా నిలిచి మరోసారి ఆశీర్వదించాలని కోరారు. బిఆర్ఎస్ ప్రజలు తనకు అండగా నిలిచి మరోసారి ఆశీర్వదించాలని కోరారు. బిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోలోని అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తామని తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపరిచే విధంగా ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి, తనను మరోసారి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి ఇరుగు మంగమ్మ, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, తెలంగాణ రైతు సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు నామిరెడ్డి యాదగిరి రెడ్డి, మాజీ ఎంపిపి నామిరెడ్డి రవీనా, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసే కమ్యూనిస్టులను చట్ట సభలకు పంపాలి

(మొదటిపేజీ తరువాయి)

ఈ కార్యక్రమంలో, నకిరేకల్ సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ చిన వెంకులుకు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, మల్లం మహేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి, బలుగూరి అంజయ్య, బోయిని ఆనంద్, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ అంబడి ఉపేంద్ర రవీందర్ రెడ్డి, ఎంపీటీసీలు బడుగు రమేష్,ఎర్రోళ్ల లక్ష్మమ్మ, సర్పంచ్ జల్లల లక్ష్మమ్మ, మండల నాయకులు కందుల హనుమంతు,కల్లూరి నగేష్,గాదె నరేందర్, మేడి గణేష్, ఎస్ఎఫ్ఐ కేంద్రకమిటి సభ్యురాలు మెడబోయిన మమత, గొరిగే సోములు, మెడబోయిన శీను, వేముల సైదులు, బావండ్లపల్లి బాలరాజు తదితరులు ఉన్నారు.

# పైళ్ల శేఖర్‌రెడ్డి హ్యాట్రిక్ విజయంతో భువనగిరి అభివృద్ధి

## - కౌన్సిలర్ పంగరెక్క స్వామి



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్దిగా 3వ సారి పోటి చేస్తున్న సందర్భంగా, హ్యాట్రిక్ విజయంతో భువనగిరి మున్సిపాల్ లోని 8వ వార్డును మరిత అబివృద్ది చేసుకోవచ్చునని ఇంటింటి ప్రచారంలో భాగంగా వార్డు కౌన్సిలర్ పంగరెక్క స్వామి అన్నారు. కార్తు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమములో కో-అప్షన్ సభ్యులు ఇట్టబోయిన సబిత గోపాల్, ఇట్టబోయిన పావని, సుదర్శన్, రమేష్, యాదగిరి,సత్యనారాయణ,వార్డు ప్రజలు పాల్గోన్నారు.




# పార్టీ జెండాను అవమానపరిచిన వ్యక్తిపై కేసు నమోదు

## ఎస్ఐ సి. హెచ్. నరేష్

నూతనకల్, మేజర్‌న్యూస్ : పార్టీ జెండాను అవమానపరిచిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సిహెచ్ నరేష్ తెలిపారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలోని బిక్కుమల్ల గ్రామానికి చెందిన కుక్కల గణేష్ గురువారం బిఆర్ఎస్ పార్టీ జెండాను కాలితో తొక్కి అవమానపరచడంతో పాటు గ్రామంలో రాజకీయ పార్టీల మధ్య గొడవలు పెట్టే విధంగా ప్రవర్తించడంతో అతనిపై కేసు నమోదు చేశామని తెలిపారు. గ్రామంలోని రాజకీయ పార్టీ మధ్య గొడవలు పెట్టే విధంగా వారికి ద్వేషాలు కలిగించే విధంగా ప్రవర్తించవద్దని, రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవరు సామాజిక మాధ్యమాలలో అణచిత వ్యాఖ్యలు కానీ సందేశాలు గాని ఏ రాజకీయ పార్టీని అవమానపరిచే విధంగా ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని పంపకూడదని ఎవరైనా అలా ప్రవర్తించినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

### మునుగోడులో రాజగోపాల్ రెడ్డి గెలుపుతో పాటు

# రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుంది

### రాజగోపాల్ రెడ్డి సతీమణి కొమటిరెడ్డి లక్ష్మి





చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : కెసిఆర్ ప్రభుత్వం పై ప్రజలకు నమ్మకం పోయిందని ప్రజలు మార్పు కోరుకుంటున్నారని మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి కొమటిరెడ్డి లక్ష్మి అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ పురపాలక పరిధిలోని పలు వార్డులలో సిపిఐతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించిన కోమటిరెడ్డి లక్ష్మి, హస్తం గుర్తుపై ఓటు వేసి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వార్డు ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలే అమలు చేస్తే, మునుగోడు ఉప ఎన్నికల్లో రాజగోపాల్ రెడ్డి ఒక్కడిపై కెసిఆర్ కౌరవ సైన్యాన్ని ఎందుకు దించుతారని ప్రశ్నించారు. కెసిఆర్ కౌరవ సైన్యాన్ని దింపిన కూడా, మునుగోడు ప్రజలు రాజగోపాల్ రెడ్డికి బైఎలక్షన్‌లో నైతిక విజయాన్ని అందించారన్నారు. ఈ సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎక్కడికి వెళ్లినా ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, రాజగోపాల్ రెడ్డి గెలుపుతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, సిపిఐ మండల మున్సిపల్ పార్టీ కార్యదర్శులు పల్లి శేఖర్ రెడ్డి, మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, అధిక సంఖ్యలో కాంగ్రెస్, సిపిఐ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# బీఎస్పీ అభ్యర్థి ఉపసంహరణ వెనుక ఎవరి హస్తం ఉందో తెలియాలి

సంస్థాన్ నారాయణపురం (మేజర్‌న్యూస్) బహుజన సమాజ్ పార్టీ మునుగోడు అభ్యర్థి నామినేషన్ ఉపసంహరించుకోవడం వెనుక ఎవరి హస్తం ఉందో తెలియాల్సి ఉందని బిఎస్పి రాష్ట్ర కార్యదర్శి ఐతరాజు అబెందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్ వెనుతిరుగడానికి చాలా బాధగా ఉందని మునుగోడు నియోజకవర్గ ఓటర్లను ఆయన క్షమాపణ కోరారు. అభ్యర్థి ఆందోజు శంకరాచారి బయటపడ్డడా లేక ఆ పార్టీలు తాయిలాలకు లోంగి మునుగోడు బరిలో నుండి తప్పుకున్నాడా అని వారి వెనుక ఎవరి హస్తము ఉందో తెలియాలన్నారు. ప్రవిణ్ కుమార్ నాయకత్వక బహుజన రాజ్యదికారమే లక్ష్యంగా వెళుతున్న తరుణంలో అధిపత్యం పార్టీ కుట్రలో అభ్యర్థి తప్పుకోవడంతో తీవ్రంగా పార్టీ పరిగణిస్తుందని పేర్కొన్నారు.

**FORMAT C-1**

**DECLARATION ABOUT CRIMINAL CASES**

Declaration about criminal cases (As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP(Civil) No. 536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India & Anr.)

Name and address of Candidate : **KOMATIREDDY VENKAT REDDY**
**H.No. 6-2-437, Srinagar Colony,**
**Hyderabad Road,**
**Nalgonda Town & District.**

Name of the Political Party : **INDIAN NATIONAL CONGRESS (INC)**

Name of the Election : **GENERAL ELECTION TSLA-2023**

Name of the Constituency : **92-NALGONDA ASSEMBLY CONSTITUENCY**

I Komatireddy Venkat Reddy a candidate for the Above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

| (A) Pending Criminal cases | | | (B) Details about cases of conviction for criminal offences | | |
|---|---|---|---|---|---|
| Sl. No. | Name of Court, Case No. & status of the case(s) | Sections of the Acts concerned & brief Description of | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & Punishment imposed offence(s) | Description of offence(s) & Punishment imposed offence(s) |
| 1 | JFCM, Nalgonda, Crime No.70/2023 PS Nalgonda I Town Under Investigation. | U/s.504 & 506 IPC Intentional Insult with intent to provoke breach of the peace, Criminal Intimidation. | Special Sessions Judge Court, Nampally, Hyderabad 05.03.2021 | U/s.143, 448, 290 R/w.Section 149 IPC Unlawful Assembly, House Trespass and Public Nuisance Fine of Rs.4,200/- | Fine of Rs.4,200/- |
| 2 | I ACMM, Nampally, Hyderabad transferred to Special Court of MLAs & MPs, CC 8710/2023 (For renumbering). | U/s.143, 147, 341, 290 R/W.149 IPC Unlawful Assembly, Rioting, wrongful restraint, Public Nuisance | Nil | Nil | Nil |
| 3 | Principal JCJ, Jangaon CC 102/2021 (for Notice/ Summons) | U/s.143, 353, 506 R/w. Section 149 IPC Unlawful Assembly, Assault or Criminal force to deter public servant from public duty, Criminal Intimidation | Nil | Nil | Nil |
| 4 | JFCM, Huzurnagar, Suryapet District CC No.647/2022 (for transfer to Spl. Court) | U/s.341, 188 R.w.34 IPC Wrongful Restraint, Disobedience to order, Common Intention | Nil | Nil | Nil |
| 5 | Hon'ble Spl. JFCM (Excise Court) at Nalgonda Crime No.104/2014 PS Kanagal Under Investigation | U/s.504 IPC, Section 3 (i) (x) of SC ST POA Act Insult, Abusing | Nil | Nil | Nil |

Sd/- **KOMATIREDDY VENKAT REDDY**
92- Nalgonda Assembly Constituency

# గాదరి కిషోర్ వెంటే టిఎమ్ఆర్‌పిఎస్



నూతనకల్, మేజర్‌న్యూస్ : రానున్న అసెంబ్లీ ఎన్నికలలో గాదరి కిషోర్ కుమార్ కే టిఎంఆర్‌పిఎస్ ప్రజలంతా మద్దతు తెలుపుతూ అత్యధిక మెజార్టీతో గెలిపించడం కోసం కృషి చేస్తామని టిఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు కన్నెగంటి ఎల్లయ్య అన్నా రు. శుక్రవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ గత ప్రభుత్వాలు దళితుల అభివృద్ధి సంక్షేమాలను విస్మరించారని సీఎం కేసీఆర్ వచ్చిన తర్వాతే రాష్ట్రంతో పాటు నియోజకవర్గంలో అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని కావున ప్రతి ఎన్నికలలో బిఆర్ఎస్ బలపరిచిన గెలుపు కోసం సంపూర్తిగా మద్దతు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కంచర్ల భూపాల్ రెడ్డికి ఎంఐఎం మద్దతు



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే 0.8% ఆదాయంతో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందని ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు రజియోద్దీన్ అన్నారు. కంచర్ల భూపాల్ రెడ్డి హయాంలో కరోనా సమయాన్ని మినహాయిస్తే మిగిలిన రెండుమూడు సంవత్సరాల్లోనే ఇంతలా అభివృద్ధి చెందిందంటే.. మరోదఫా ఎమ్మెల్యేగా పంపిస్తే మరింత అభివృద్ధి చెందుతుంది. అందుకే మైనారిటీల మద్దతు కంచర్లకు ఇస్తున్నామని ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు రజియోద్దీన్ అన్నారు. కోమటిరెడ్డి 20 ఏండ్లు ఎమ్మెల్యే, ఒకసారి మంత్రిగా ఉండి కూడా నల్గొండ అభివృద్ధిని విస్మరించి హైదరాబాద్‌లో దాక్కున్నారని, ఇప్పుడు ఎన్నికల సమయంలో వచ్చి అభివృద్ధి చేస్తా అవకాశం ఇవ్వాలని కోరడం ఎంత వరకు సబబు అని అన్నారు. సిఎం కేసిఆర్ కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ కేసిఆర్ ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 204 మైనారిటీ గురుకుల పాఠశాలల ద్వారా 1,20,000 మంది విద్యార్థులకు విద్య అందించడంతో పాటు షాదీముబారక్, రంజాన్ తోఫా లాంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. సిఎం కేసిఆర్ మూడోసారి అధికారంలోకి వస్తే మైనారిటీ సంక్షేమం కోసం మరింత ఎక్కువగా కృషి చేస్తామని అన్నారు. 2014లో కూడా ఇండిపెండెంట్‌గా పోటీ చేసినప్పుడు, 2018లో మళ్ళీ ఇప్పుడు నాకు మద్దతు ఇచ్చినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ బండా నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు చకిలం అనిల్ కుమార్‌లు మాట్లాడుతూ బిఆర్ఎస్‌కు ఎంఐఎం మద్దతు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. 2014 నుంచి బిఆర్ఎస్ ఎంఐఎం పార్టీల మైత్రీ కొనసాగుతోందని, మరోసారి భూపాల్ రెడ్డిని గెలిపిస్తే మైనారిటీలు మరింత అభివృద్ధి చెందుతారని అన్నారు. కులమతాలకు అతీతంగా తెలంగాణ అభివృద్ధిలో ముందుకు పోతున్నదని అందుకే ఎంఐఎం మద్దత్తు ఇచ్చిందని, వారికి మరోసారి ధన్యవాదాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ పంకజ్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్, డాక్టర్ సుహాన్, మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 సీట్లు గెలవబోతున్నాం

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

## 12 మంది టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులను అసెంబ్లీ గేటు తాకనివ్వను

## కెసిఆర్‌ను గద్దే దింపాలి ఆయన అహంకారం పోవాలి

## కోమటిరెడ్డి బ్రదర్స్ విమర్శించే స్థాయి కేటీఆర్‌కు లేదు : వీరేశం



చిట్యాల, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ కార్యకర్తలు 2018 ఎన్నికలలో కష్టపడి గెలిపిస్తే కాంగ్రెస్ పార్టీకి మోసం చేసి బిఆర్ఎస్‌లోకి పోయినోడు ఈనాటి బిఆర్ఎస్ అభ్యర్థి అని మునుగోడు మాజీ శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి అన్నారు. నార్కట్‌పల్లి మండల కేంద్రంలో నిర్వహించిన శాసనసభ ఎన్నికల ప్రచారానికి ముఖ్య అతిథిగా హాజరైన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ అన్నం పెట్టే తల్లికి సున్నం పెట్టాడు ఈ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నేను కాంగ్రెస్‌లో రాకముందే వీరేశంకి టిక్కెట్ ఇప్పించా, వీరేశంకి నకిరేకల్‌లో టిక్కెట్ డిక్లేర్ అయిన రోజే గెలుపు కాయం అయింది. కెటిఆర్ నీకు దమ్ముంటే బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించు ట్రక్ గుర్తు రావడం వల్లనే ఇక్కడ ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి 2018లో గెలవడం జరిగింది. వీరేశం ఒక పులి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఒక్క పాము ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 మందిని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అసెంబ్లీ గేట్ కూడ తాకనీయాను నేను ఒక్కరికి సహాయం చేసే మనిషి వీరేశం లేకపోతే జగదీష్ రెడ్డి ఏక్కడ ఉండు వీరేశం రాకతో కాంగ్రెస్ పార్టీకి సూర్యపేట, తుంగతుర్తి లో మరింత బలం వచ్చింది కెసిఆర్ ను గద్దె దింపాలి అయన ఆహకరం పోవాలి.మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ నేను కాంగ్రెస్ పార్టీలోకి రావడం ప్రధాన కారణం రాజన్న కోమటిరెడ్డి బ్రదర్స్ కు ఈ జిల్లాలో ఆదుకునే గుణం ఉంది కోమటిరెడ్డి బ్రదర్స్ పై మాట్లాడే అర్హత కెటిఆర్‌కు లేదు ఈ రాష్టంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అరు గ్యారంటీ స్కీమ్‌లను ప్రతి ఒక్క లబ్ధిదారులకు అందిస్తాం ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 సీట్లు గెలువబోతున్నము. చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించవాలసిందిగా మనవి ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ ఫైనాన్స్ మాజీ చైర్మన్ పూజర్ల శంబయ్య,రాష్ట్ర నాయకులు దైద రవీందర్,కేతేపల్లి ఎంపీపీ పెరుమాడ్ల శేఖర్, నకిరేకల్ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు,కేతపల్లి సర్పంచ్ ముత్తమ్మ, నార్కట్‌పల్లి మండల అధ్యక్షుడు బత్తుల ఊశయ్య,వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు నాయకులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనానికి తరలిన బేడ బుడగజంగాలు

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భువనగిరిలో జరిగే బేడ బుడగ జంగాల ఆత్మీయ సమ్మేళనానికి శుక్రవారం భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రం నుండి మండల అధ్యక్షుడు రేవల్లి యాదగిరి ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు యాదగిరి బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పర్వతం రంగయ్య, కొండపల్లి సత్తయ్య, రేవల్లి శివ, కప్పెర సత్తయ్య, కప్పర బిక్షపతి, రాసునూరు యాదగిరి, పర్వతం అశోక్ తదితరులు పాల్గొన్నారు.




# బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పిన సర్పంచ్‌లు



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండలంలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచులు ఒక్కొక్కరుగా ఆ పార్టీకి గుడ్ బై చెబుతూ కాంగ్రెస్ బాటపడుతున్నారు. అజలాపురం, గ్రామ బీఆర్ఎస్ సర్పంచ్ దండేటికార్ అనసూయ అంజయ్య, తిరుగండ్లపల్లి గ్రామ సర్పంచ్ అయితపాక జంగయ్య గ్రామానికి చెందిన 30 మందితో మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కాగా గ్రామ సర్పంచ్ దండేటికార్ అనసూయ అంజయ్య, అయితపాక జంగయ్య గతంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులుగా ఉండి గ్రామానికి సేవలందించారు. మొన్న జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ లోకి చేరిన విషయం తెలిసిందే. రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ లో చేరడంతో మునుగోడు అభివృద్ధి రాజగోపాల్ రెడ్డి తోటి సాధ్యమవుతుందని బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ సొంత గుడికి చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ మునుగోడు అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఎన్ని ఎత్తులు వేసినా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు కోమటిరెడ్డి వెంట నడవడానికి సిద్ధంగా ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

# బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

## బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఆలేరు నియోజకవర్గం వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరినారు. తేదీ 17 -11-2023న శుక్రవారం ఆలేరు నియోజకవర్గం చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్‌డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరినారు. వీరికి డిసిసిబి చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించినారు. రాజపేట మండలం కుర్రారం గ్రామం నుండి 100 మంది ముదిరాజ్ సంఘం నాయకులు, ఆలేరు మండలం పటేల్ గూడెం నుండి 100 మంది, బొమ్మలరామారం మండలం కేకే తండా నుండి 50 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరినారు. ముందుగా యాదగిరిగుట్ట మండలం రాళ్ల జనగం గ్రామం నుండి వైయస్సార్సీపీ నుండి మరియు సిపిఐ పార్టీల నుండి గొంగిడి మహేందర్ రెడ్డి గారి సమక్షంలో 300 మంది బిఆర్ఎస్ పార్టీలో చేయడం జరిగినది. కెసిఆర్ సంక్షేమ పథకాలకు మరియు సునీత మహేందర్ రెడ్డి అభివృద్ధి పనులకు ఆకర్షితులై శుక్రవారం రోజు బిఆర్ఎస్ పార్టీలో చేరినారు. వైయస్సార్సీపి మండల పార్టీ అధ్యక్షుడు పాండురాజు కమలాకర్, సిపిఐ నాయకులు తుమ్మల ఎల్లేష్, తెల్జరీ వెంకటయ్య నాయకత్వంలో 300 మంది, తుర్కపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ములకలపల్లి గ్రామ ఎంపీటీసీ బానోతు ప్రతిభా రాజేష్ మరియు మోతి రామ్ తండా సర్పంచ్ బానోతు బిచ్చు నాయక్ బిఆర్ఎస్ పార్టీలో చేరినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ తెల్జరి శ్రీశైలం, గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మల సుధాకర్, తుమ్మల సురేష్, పొన్నాల నరసింహా, జిల్లా శివరాజు పాల్గొన్నారు. జూపల్లి నగేష్ రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, మండల పార్టీ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య ఉన్నారు.

### దేశంలో ఎక్కడా లేని విధంగా

# తెలంగాణలో అభివృద్ధి కార్యక్రమాలు

### – దేవరకొండ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్ర కుమార్







చింతపల్లి, మేజర్‌న్యూస్ : దేశంలో ఎక్కడా లేని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుంది అని దేవరకొండ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా చింతపల్లి మండలం గోడుకొండ్ల, పోలేపల్లి రాంనగర్, బొటీమీది తండా, పాలెం తండా, మదనాపురం, గొల్లపల్లి, ఉమ్మాపురం, రొట్టిగడ్డ తండా, తక్కళ్ళపల్లి, చాకలి శేరిపల్లి, ప్రశాంతపూరి తండా, కుర్మేడ్ గ్రామాలలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలవేళ అభివృద్ధిని సైతం అవహేళన చేస్తూ ప్రచారం చేస్తూ పబ్బం గడుపుతున్న ప్రతిపక్ష పార్టీలు అని ఆయన అన్నారు. కాంగ్రెస్, బిజెపి పాలిత ప్రభుత్వాలు ఏం అభివృద్ధి చేశాయి ప్రజలకు చెప్పలేని స్థితిలో ఇక్కడి నాయకులు ఉన్నారు అని ఆయన అన్నారు. కేసీఆర్ పాలనే తెలంగాణ రాష్ట్రానికి రక్షణ అని ఆయన తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు వాడల్లో తిరగకుండా చెయ్యాలి అని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి అంటే బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం అని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రజలు కేసీఆర్ గారి పాలనను బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు అని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రంతో పాటు దేవరకొండ నియోజకవర్గంలో మళ్ళీ భారీ మెజారిటీతో గులాబీ జెండా ను ఎగురవేయబోతున్నాం అని ఆయన తెలిపారు.అవగాహనతో ఆలోచించి నిర్ణయం తీసుకుని ఓటు వేయండి అని ఆయన తెలిపారు.బీజేపీ, కాంగ్రెస్ వాళ్ళ మాయ మాటలు నమ్మి మోసపోకండి అని ఆయన పిలుపునిచ్చారు.నవంబర్ 30వ తేదీన జరగనున్న ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. నియోజకవర్గ ప్రజలకు నేను ఎల్లప్పుడూ సేవకుడానే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యానాయక్, వాడిత్య రమేష్ నాయక్, నేనావత్ కిషన్ నాయక్, కంకణాల వెంకట్ రెడ్డి, జడ్పీటీసీ కంకణాల. ప్రవీణావెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు ఉజ్జిని .విద్యాసాగర్ రావు, మార్కెట్ మాజి వైస్ చైర్మన్ గోపిడి. క్రిష్ట రెడ్డి, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానికుడు, ఉద్యమకారుడైన మందుల సామేల్‌ని గెలిపించాలి

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి





నూతనకల్, మేజర్‌న్యూస్ : స్థానికుడు, ఉద్యమకారుడైన తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామేల్‌ను ఈనెల 30న జరిగే ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, వేముల వీరేశంలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయే అని కాంగ్రెస్ పార్టీ రుణం తీర్చుకునే అవకాశం ఈ ఎన్నికల రూపంలో మన ముందు ఉందని ఓట్లు వేసి గెలిపించి తెలంగాణ ఇచ్చిన తల్లి రుణం తీర్చుకోవాలని అన్నారు. 6 గ్యారంటీ స్కీం పథకాలను గ్యారంటీగా అమలు చేస్తామని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఎన్నడు లేదని తెలిపారు. తెలంగాణ ఉద్యమ కారుడు, స్థానికుడైన మందుల సామేల్ ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించాలని అలాంటి వారిని గెలిపించి అసెంబ్లీకి పంపితే నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వంలో వారు చేస్తున్న కుటుంబ పాలనకు, ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రజలందరూ విసిగి వేసారి పోయారని, వారు చేస్తున్న కుటుంబ పాలనకు వ్యతిరేకంగా ప్రజలంతా ఏకమై తమ ఓటు హక్కును వజ్రాయుధంగా మలిచి కేసీఆర్‌ను గద్దెదింపేవరకు విశ్రమించవద్దని అన్నారు. తెలంగాణ వచ్చిన సమయంలో అన్ని వనరులతో కూడి ఆర్థికంగా అభివృద్ధి పతంలో ఉన్న తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చారని విమర్శించారు.వేల కోట్ల రూపాయలతో ప్రాజెక్టులను నిర్మిస్తామని చెప్పి అడ్డగోలు నిర్మాణాలు చేసి ప్రజాధనాన్ని వృధా చేశారని మండిపడ్డారు. ప్రజలందరూ కేసీఆర్ దుర్మార్గాలను, కుటుంబ పాలనను తిప్పి కొట్టాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అది మీ చేతుల్లోనే ఉందని ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి వివేక్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి ఆరాధ్య పౌండేషన్ చైర్మన్ తాడోజు వాణిశ్రీకాంత్ రాజ్, సర్పంచ్ తీగల కరుణశ్రీ, జిల్లా నాయకులు తీగల గిరిధర్ రెడ్డి, కళ్లెం కృష్ణారెడ్డి, కట్ట మల్లారెడ్డి, పన్నాల మల్లారెడ్డి, ధర్పల్లి వీరన్న,పసుల అశోక్ యాదవ్, లింగాల రామచంద్రయ్య, గుర్రం సత్యనారాయణ, మరాటి రామస్వామి, చిర్ర శ్రీనాథ్ గౌడ్, ఆయా గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ సహకారంతో మునుగోడును అభివృద్ధి చేస్తా

## చలమల్ల కృష్ణారెడ్డి





చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : కోమిటి రెడ్డి బ్రదర్స్ కాంట్రాక్ట మీద ఉన్న ప్రేమ, నియోజకవర్గాల అభివృద్ధి మీద ఉండదని, వారి సొంత లాభం కోసం కార్యకర్తలను ముంచడమే వారి పని అని భాజపా మునుగోడు అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మండలంలోని పలు గ్రామాలలో చలమల్ల కృష్ణారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ప్రచార రథంపై మాట్లాడుతూ కాంట్రాక్టర్లతో కుమ్మక్కై కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, నియోజకవర్గంలో నాణ్యత లేని పనులను చేయించి, మునుగోడును ఎంతో అభివృద్ధి చెందిందని కూసుకుంట్ల చెప్పడం సిగ్గుచేటు చర్య అని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల మునుగోడు ఎంత అభివృద్ధి చెందిందో మునుగోడు ప్రజలకు తెలుసన్నారు. ఊసరవెల్లిలా పార్టీలు మారే రాజగోపాల్ రెడ్డి, ఎన్ని జిమ్మిక్కులు చేసినా మునుగోడు ప్రజలు ఆదరించే పరిస్థితుల్లో లేరన్నారు. కాంట్రాక్టుల కోసం పరితపించే రాజగోపాల్ రెడ్డిని, కాంట్రాక్టర్లతో కుమ్మక్కై కోట్లు దండుకున్న కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని ఈ సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్పాలన్నారు. స్థానికుడిని నన్ను గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వ సహకారంతో మునుగోడు అభివృద్ధిని మరింత ముందు తీసుకుపోతానని, కమలం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి, భాజపా వివిధ గ్రామా శాఖ అధ్యక్షులు, భాజాపా ప్రజా ప్రతినిధులు, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : శారజిపేట, కొల్లూరు, తూర్పు ఓగూడెం, గొలనుకొండ గ్రామాల సర్పంచులు మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీలోకి చేరిక. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి. ఈ చేరికలతో బిఆరెస్ పార్టీకి భారీగా షాక్ తగులుతుంది. అలేరు మండలం, శారజిపేట గ్రామ సర్పంచ్ బండ పద్మ పర్వతాలు, కొల్లూరు గ్రామ సర్పంచ్ కోటగిరి జయమ్మ, తూర్పుగూడెం గ్రామసర్పంచ్ వంగల శ్రీశైలం, గోలనుకొండ గ్రామ సర్పంచ్ బైరా పాకా లక్ష్మీ రాజయ్య, గొలనుకొండ మాజీ పాల సెంటర్ చైర్మన్ కొలనుపాక సత్యనారాయణ, ఆత్మకూరు మండలం కాప్రాయిపల్లి గ్రామ సర్పంచ్ వరలక్ష్మి శ్రీనివాస్ రెడ్డితో పాటు పెద్ద ఎత్తున్న అలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.

సూర్య



# కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన పార్టీ శ్రేణులు



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మునుగోడు అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మర్రిగూడ మాజీ సర్పంచ్ మాస నిలిమా చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఉప సర్పంచ్ గౌర్రె అలివేలు నరసింహ, ఈద రాములు, మాజీ ఎంపిటిసి బాలయ్య, పల్లె మల్లేష్, గొట్టిముక్కుల దేవేందర్, శేఖర్, మల్లేష్, దేవర కొండ సత్తయ్య, వంపు వెంకటేష్, యాదయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

### కోమటిరెడ్డి బ్రదర్స్ ఓటమి భయంతో

# మతిస్థిమితం లేని మాటలు మాట్లాడుతున్నారు : చిరుమర్తి



చిట్యాల, మేజర్‌న్యూస్ : దళిత కుటుంబానికి చెందిన నాపై కోమటిరెడ్డి సోదరులు నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారు అని నకిరేకల్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిరుమర్తి అన్నారు నార్కట్పల్లి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నకిరేకల్‌లో తాగుబోతులు, కిరాయి రౌడీలతో కోమటిరెడ్డి సోదరులు రాజకీయం చేస్తున్నారు. 18 వేల కోట్లకు బిజెపికి అమ్ముడుపోయిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నాడు. స్థాయిని మరిచి, సర్పంచ్ స్థాయికి దిగజారి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతున్నారు. రోజుకో మాట, పూటకో వేషంతో జనాలను కన్ఫ్యూస్ చేసే క్యారెక్టర్ బ్రదర్స్ ది. వీరేశం పార్టీలోకి వస్తే బలం వచ్చింది అనడంలో కోమటిరెడ్డి బ్రదర్స్ ఓడిపోయారని తేటతెల్లమయింది. కోమటిరెడ్డి సోదరులు ఓటమి భయంతోనే మతి స్థిమితం లేని మాటలు మాట్లాడుతున్నారు. నల్లగొండ, మునుగోడు ప్రజలు మీకు చుక్కలు చూపించి, మూడు చెరువుల నీళ్లు తాపించడం ఖాయం. మునుగోడులో నువ్వు, నల్లగొండలో మీ అన్న 50 వేల ఓట్లతో ఓడటం ఖాయం. పేదోడి ఎదుగుదలను ఓర్వలేని మనస్తత్వం కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డిది. జీవితంలో గెలుపు ఓటములు అన్నీ చూసా, మీ బెదిరింపులకు బయపడేది మాత్రం లేదు. అధికారంలో ఉన్నప్పుడు జిల్లాను దోచుకున్న చరిత్ర కోమటిరెడ్డి సోదరులది. రాజ్ గోపాల్ రెడ్డి అహంకారానికి మునుగోడులో భారీ మూల్యం చెల్లించక తప్పదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం చైర్మన్ రేగటి మల్లికార్జున్ రెడ్డి ఎంపీపీ సూర్య రెడ్డి నరేందర్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ మద్దతుతో కాంగ్రేస్ ప్రచారంను నిర్వహించిన బర్రె జహంగీర్

భువనగిరి, మేజర్‌న్యూస్ ః భువనగిరి నియోజక వర్గ కాంగ్రేస్ ఎమ్మెల్యే అభ్యర్ది కుంభం అనిల్ కుమార్‌రెడ్డి గెలుపు కోసం భువనగిరి పట్టణంలో భువనగిరి మాజీ మున్సిపాల్ చైర్మన్ బర్రె జహంగీర్ ఆద్వర్యంలో గెలుపు కోసం ఇంటింటి కి తిరిగి ప్రచారంను నిర్వహించారు. ఈ సందర్బంగా మాటలాడుతు గత రెండు పర్యాయాలు



బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే,పేదలకు ఏలాంటి న్యాయం చేయలేదని,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రేస్ పార్టీ కట్టుబడి ఉన్నదని తెల్పారు. రూ॥500లకే వంట గ్యాస్‌ను ఇస్తుందని,మహిళలకు రూ॥2500,రైతులకు రైతు బందు,రైతు బీమా, విద్యార్దులకు ఫీజు రియంబర్స్‌మెంట్ లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెల్పారు. స్దానిక నాయకుడు కుంభం అనిల్ కుమార్‌రెడ్డిని కాంగ్రేస్ పార్టీ గుర్తు చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమములో సిపిఐ నాయకులు ఎండి ఇమ్రాన్,సిరిపంగ నాగరాజ్, ఉడుత రమేష్, కూర శివ, భరత్ గౌడ్, కూర నాగేందర్ తదితరులు పాల్గోన్నారు.

# ఓటు హక్కు మనందరి బాధ్యత

### – ఎస్ఐ, కమిషనర్




చిట్యాల, మేజర్‌న్యూస్ : లయోలా టెక్నో స్కూల్ ఆధ్వర్యంలో చిట్యాల పట్టణంలో ఓటర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కనకదుర్గ సెంటర్లో నిర్వహించిన కార్యక్రమానికి చిట్యాల ఎస్ఐ ఇరుగు రవికుమార్, మున్సిపాలిటీ కమిషనర్ మందడి రామదుర్గా రెడ్డిలు హాజరై మాట్లాడుతూ ఓటు హక్కు మనందరి బాధ్యత అని, వోటింగ్ అనేది భాగస్వామ్యానికి అత్యంత ముఖ్యమైన అంశం, ఎందుకంటే ఇది భారతదేశంలోని పౌరులకు తమ నాయకులను ఎన్నుకునే హక్కును ఇస్తుందన్నారు. అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజల్లో మార్పుతో ఓటు యొక్క ప్రాముఖ్యత తెలుస్తుందని తెలిపారు. బుల్లెట్ కన్నా బ్యాలెట్ మిన్న అని తెలిపారు. అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సుందర్ రాజ్, ఉపాధ్యాయులు కిరణ్ శ్రవణ్ వెంకన్న రాజు, మధు, శ్రీశైలం జానకి, లక్ష్మి, నర్మద, రాణి,సలేహా, లావణ్య సుజాత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంక్షేమానికి కృషి చేస్తా

### ఎమ్మెల్యే గొంగిడి సునీత



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఆలేరులో జరిగిన గౌడ ఆత్మీయ సమావేశంలో బూడిద బిక్షమయ్య గౌడ్ మాజీ ఎమ్మెల్యే హైలెట్ కామెంట్స్. గౌడ జాతి మాట ఇస్తే తప్పదు సీఎం కేసీఆర్‌కు ఆలేరులో బిఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత రెడ్డికి మద్దతుగా గౌడ జాతి పనిచేస్తుంది. సీఎం కేసీఆర్ ఒక్కరు మాత్రమే గౌడ జాతి సంక్షేమం గురించి పట్టించుకుంటున్నారు. గౌడ జాతి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఏకైక నేత సీఎం కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీకి గౌడ జాతి అండగా నిలుస్తుంది. భవిష్యత్తులో గౌడ జాతి అన్ని విధాలుగా అభివృద్ధి జరిగేందుకు గీత కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేందుకు సీఎం కేసీఆర్ కేటీఆర్‌లతో మాట్లాడి కృషి చేస్తాను. కారు గుర్తుకు ఓటు వేసి కెసిఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేద్దాం.

# తండ్రి గెలుపు కోసం కూతుర్లు ప్రచారం చేపట్టారు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి జిల్లా ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బిర్లా ఐలయ్య కూతుర్లు అరుంధతి, శృతి ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని పలు వార్డులలో గడప గడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఆరు గ్యారెంటీ స్కీమ్‌లకు ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు...ఈ సందర్భంగా బిర్లా అరుంధతి మాట్లాడుతూ తాజాగా కాంగ్రెస్ పార్టీ వెల్లడించిన గ్యారెంటీ కార్డ్‌లో వున్న స్కీమ్‌లు మహిళలకు ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఇల్లు లేని వారికి ఐదు లక్షల రూపాయలతో ఇల్లు నిర్మాణం, తదితర హామీలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు అవుతాయని తెలిపారు. తన తండ్రికి ఓటు వేసి గెలిపిస్తే ప్రజలకు సేవ చేస్తామని తెలిపారు. బీర్ల ఫౌండేషన్ ద్వార ప్రజలకు ఎన్నో సేవ కార్యక్రమాలు చేశామన్నారు. చేతి గుర్తుకి ఓటు వేసి బీర్ల ఐలయ్యను గెలిపిస్తే మరిన్ని సేవ కార్యక్రమాలు చేస్తామన్నారు. చేతి గుర్తుకు ఓటు వేసి తన తండ్రి బీర్ల ఐలయ్య ని గెలిపించాలని కోరారు.

### మునుగోడు బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి సమక్షంలో

# బిజెపిలోకి చేరికలు

### గుండ్లోరిగూడెం సర్పంచ్ మునుగోడు మాజీ వైస్ ఎంపీపీ బిజెపిలో చేరిక



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని గుండ్లొరి గూడెం గ్రామానికి చెందిన ప్రస్తుత బిఆర్ఎస్ సర్పంచ్ పల్లెబోయిన యాదయ్య మరియు మునుగోడు మాజీ వైస్ ఎంపీపీ కర్నాటి లింగయ్యతో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు అయా పార్టీలకు రాజీనామా చేసి శుక్రవారం మునుగోడు బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చలమల్ల కృష్ణా రెడ్డి వారికి బిజెపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బిజేపీ పార్టీలో చేరిన వారిలో గుండ్లోరిగూడెం గ్రామ కాంగ్రెస్ గ్రామ శాఖ బొల్లం సత్యనారాయణ, పల్లెబోయిన అశోక్, కొంపల్లి గ్రామ కాంగ్రేస్ వార్డు సభ్యులు జిడిమడ్ల సైదులులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మునుగోడు మండల నాయకులు సురిగి నరసింహ గౌడ్ ,సర్పంచులు ఒంటపాక జగన్, నందిపాటి రమేష్, బొమ్మగోని అనిల్ గౌడ్, మ్నెగుదాల శంభు గౌడ్, బోమ్మకంటి నరసింహ, వడ్డపల్లి శంకర్, వార్డు సభ్యులు సురిగి రమేష్, నజీర్ బాబా సంకు యదగిరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నోముల భగత్‌కి ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలు



హాలియా, మేజర్‌న్యూస్ : అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా అనుముల మండలం, చల్మారెడ్డి గూడెం గ్రామంలో నియోజకవర్గ ఇంచార్జ్ ఎమ్మెల్సీ కోటిరెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవెల్లి విజేందర్ రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించి, కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించిన లినాగార్జునసాగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ కుమార్. గ్రామ ప్రజలు వీరతిలకం దిద్ది, మహిళలు మంగళహారతులతో, కోలాటాలతో, డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. కారు గుర్తుకు ఓటేద్దాం నాగార్జున సాగర్ నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగిద్దాం. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుమతి –పురిషోత్తం, మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటే శ్వర్లు, మండల అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి యానమల్ల సత్యం, మాజీ ఎంపీపీ ఏడుకొండల్, ఉపసర్పంచ్ జానపటి సైదులు, మండల ప్రజాప్రతినిధి చెగొండి కృష్ణ, గ్రామశాఖ అధ్యక్షులు నడ్డి కొండల్, మాజీ సర్పంచ్ కోరేపాక మారయ్య,మైనార్టీ నాయకులు అంజాద్, అబ్దుల్ హాలీం,సీనియర్ నాయకులు గురిజాల సైదులు, యువజన నాయకులు దుబ్బా శివాజీ, రేపలుక శ్రీను,గ్రామ యూత్ అధ్యక్షులు శిగలంబట్ల నాగరాజు, ఇరిగి ప్రభాకర్, నాయకులు, వార్డ్ నెంబర్ జానపాటి నవీన్ పాల్గొన్నారు.

# జైవీర్‌కి ఘన స్వాగతం



హాలియా, మేజర్‌న్యూస్ : అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బైరెడ్డి కోటిరెడ్డి ఆధ్వర్యంలో అనుముల మండలం, చింత గూడెం రామడుగు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి, కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించిన నాగార్జునసాగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్ రెడ్డి. గ్రామ ప్రజలు వీరతిలకం దిద్ది, మహిళలు మంగళహారతులతో, కోలాటాలతో, డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. చెయి గుర్తుకు ఓటేద్దాం జైవీరెడ్డిని గెలిపిద్దాం. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగిద్దాం. ఈ కార్యక్రమంలో ముఖ్య కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరికలు



రామన్నపేట, మేజర్ న్యూస్ : మండలంలోని నిదానపల్లి గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ నారపాక లక్ష్మణ్ పలువురు కాంగ్రెస్ నాయకులు నార్కట్‌పల్లి కార్యాలయంలో నకరికల్ ఎమ్మెల్యే బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య సమక్యంలో బిఆర్ఎస్ పార్టీ చేశారు. ఈ సందర్భంగా వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్‌వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడారి స్వామి యాదవ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వర్కాల మొగులయ్య, నాయకులు చల్లా అశోక్, కడారి బిక్షమయ్య, నారపాక యాదయ్య, దయ్యాల బిక్షమయ్య, నారపాక రవి(రమేష్), కడారి మల్లేశం, వర్కాల వినయ్, వర్కాల స్వామి, వర్కాల శీను, వర్కాల సూరత్, రాపోలు సుభాష్, నారపాక శీను, నారపాక సురేష్, వర్కాల సురేష్, నారపాక సంతోష్, నారాపాక అజయ్,వర్కాల సాయి, వర్కాల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలుపు కోసం

# కాంగ్రెస్, సిపిఐ శ్రేణులు విస్తృత ప్రచారం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలుపు కోసం ప్రతి గ్రామంలో ఉదయము, సాయంత్రము కాంగ్రెస్, సిపిఐ శ్రేణులు భారీ ర్యాలీలతో ఓటర్లను కలుస్తూ కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ పథకాలను వివరిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని సింగారం గ్రామంలో కాంగ్రెస్, సిపిఐ పార్టీలకు చెందిన కార్యకర్తలు, శ్రేణులు భారీ సంఖ్యలో వీధి వీధినా తిరుగుతూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలుపు మునుగోడు అభివృద్ధికి మలుపు అని నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విజయం ఖాయమైందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ప్రతి పేదవాడికి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే న్యాయం జరుగుతున్నది వారి సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగారం గ్రామ శాఖ అధ్యక్షులు కుంభం చెన్నారెడ్డి, మాజీ సర్పంచులు పోగుల జానకి ప్రకాష్, జిల్లా వెంకటేశ్వర్లు, ఉప్పునూతల రమేష్, ఉప సర్పంచ్ వట్టి వెంకట్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ జంగం రాములు, నాయకులు దేప జాన్ రెడ్డి, రావుల నర్సింహ, నకిరేకంటి సాయి, పాళకూరి చందు, పిట్టల సూర్య ప్రకాష్, జంగం చంద్రశేకర్, ఉప్పునూతల లింగ స్వామీ, పగిళ్ళ మధు, ఉప్పునూతల భాస్కర్, కోడి చంద్రయ్య,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# క్లాంపెక్స్ సమావేశంలో పాల్గొన్న అబ్జర్వర్ శేషు




చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో శుక్రవారం జరిగిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో విద్యాశాఖ ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రాం స్టేట్ అబ్జర్వర్ శేషు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరగతి గదిలో విద్యార్థులకు విద్యాబోధన అర్ధవంతంగా చేసుకునేలా ఉపాధ్యాయులు బోధించాలని అన్నారు. ఉపాధ్యాయులు ప్రణాళిక సోపానాలను వినియోగిస్తూ విద్యాబోధన చేయటం ద్వారా విద్యార్థులు త్వరగా అర్ధం చేసుకుంటారన్నారు. విద్యార్థులను గ్రూపులుగా చేసి వర్క్ ప్రాక్టిస్ చేయించాలని ఆయన సూచించారు. ఉపాధ్యాయులు తరగతి గదుల్లోనే విద్యార్థులకు వినటం, చదవటం, రాయటం వంటి అంశాలపై ఆసక్తి కల్గించేలా పాఠాలు బోదించాలన్నారు. కాంప్లెక్స్ హెచ్ఎం కె.కరుణాకర్రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఈఓ నర్సింహ్మా, ఉపాధ్యాయులు బోయ శ్రీనువాసులు, సీఆర్పీలు జాన్, ప్రవళిక పాల్గొన్నారు.

# నార్నే బాధితులకు అండగా ఉంటా

## నార్నే యాజమాన్యపై చట్టపరమైన చర్యలు

## భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

బీబీనగర్,మేజర్,న్యూస్ః ఎన్నో ఏళ్లుగా భూములు కబ్జాలకు గురై ఇబ్బందులు పడుతున్న నార్నె బాధితులు అయిన రైతులు,జవాన్లకు అండగా ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తానని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి భరోసా ఇచ్చారు.శుక్రవారం మండలకేంద్రంలో నార్నె బాధితుల సంఘం అధ్యక్షులు పంజాల సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే పాళ్గొని మాట్లాడారు.నార్నె రియల్ ఎస్టేట్ భూ బకాసురుడు పేదల భూములతో పాటు జావాన్ల భూములు కుడా కబ్జా చేసి ఆక్రమించుకున్న నార్నె రంగారావు అతని కుమారుడు గోకుల్‌పై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.బీఆర్ఎస్ అధికారంలో రాగానే అధికారులతో నార్నె ఎస్టేట్‌పై విచారణ జరిపించి రైతులకు,జవాన్లకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని తెలిపారు.నార్నె బాధితుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యేపైళ్ల శేఖర్ రెడ్డి గెలుపుకు పంజాల సురేష్ గౌడ్ పూర్తి మద్దతు ప్రకటించారు.పైళ్ల గెలుపు కోసం తన వంతు సహకారం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చింతల వెంకటేశ్వర రెడ్డి,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోళి పింగల్ రెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,నార్నె బాధితులు,తదితరులు పాల్గొన్నారు.

## బీజీఆర్ ఫౌండేషన్ ఆద్వర్యంలో

# రూ.30వేలు ఆర్థిక సహాయం



న కిరేకల్, మేజర్‌న్యూస్ః పేదరికంలో ఉన్న పలు కుటుంబాలకు బీజీఆర్ ఫౌండేషన్ ఆద్వర్యంలో రూ.30వేలు ఆర్ధిక సహాయం అందజేశారు. శుక్రవారం అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని బీజీఆర్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చుపల్లి గంగాధర్ రావు పరామర్శించి వారి కుటుంబానికి ఆర్ధిక సహాయం అందజేయడం జరిగింది. షేక్ బీ ఫాతీమా కు 5000, మేడి ముత్తయ్యకు 5000, కందికంటి నాగయ్య 5000, మేడి పల్లయ్య కు 5000, బోస్క శంకర్‌కు 4000, ఇతర వృద్దులకు 6000 రుపాయలు వైద్య కర్చుల నిమిత్తం అందజేశారు. భవిష్యత్‌లో కుడా అన్ని విధాల ఆదుకుంటామని బరోసా ఇవ్వడం జరిగింది.

# కాంగ్రేస్ అధికారం చేపట్టడం ఖాయం



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ ః తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ నాయకుడు వేముల గోపినాథ్ అన్నారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి నల్లగోండ జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధులను గెలిపించేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని రెండు పర్యాయాలుగా పరిపాలించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అరాచకాలు అక్రమ దందాలకు అక్రమ కేసులతో ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేశారని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా కెసీఆర్‌ను ఓడించేందుకు ప్రజలంతా సిద్దంగా ఉన్నారని తెలిపారు. అధికారం చేపట్టిన కెసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలలో ఎ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించలేదని, పేపర్ లీకే జితో పాటు తెలంగాణను అప్పులపారు చేసిన కేసీఆర్‌కు ప్రజలు బుద్ది చేపుతారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీలతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మ్యానిఫెస్టో ప్రజల మ్యానిఫెట్టో అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారాన్ని కట్టబెట్టి తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని కాపాడే విధంగా ప్రజలు చేయి గుర్తుపై ఓటువేయాలన్నారు.

# శ్రీ హరిపుత్ర అయప్ప స్వామి దేవాలయంలో గణపతి హోమం



భువనగిరి మేజర్ న్యూస్ ః భువనగిరి పట్టణంలోని శబరి నగర్ కాలనీలోని ప్రముఖ అయ్యప్ప దేవాలయంలో 18వ మండల పూజలో భాగంగా 2వ రోజు ఉదయం గణపతి హోమం, ఉదయాస్తమాన పూజలు, నవాభిషేకాలు, ,ధ్వజ,కోడి,సహస్ర లింగార్చన నర్మద నదిలో ఉండే అతి విలువైన సాలగ్రహ లింగాలతో నిర్వహించడం జరిగినది. ఈ సందర్బంగా బ్రహ్మశ్రీ శ్రీ వెంకటేశ్వర శర్మ ప్రదాన తాంత్రి వర్యులు ఆశీస్సులతో, ఆలయ ఫౌండర్ మాజీ చైర్మన్ అయిత రాములు ఆద్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్బంగా పడిపూజ దాతగా ప్రముఖ న్యాయవాధి నరేంద్ర ప్రసాద్ పడిపూ నిర్వహించుకున్నారు.60 మంది అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ జరిగినది.ఈ కార్యక్రమములో ఆలయ అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస్, చింత రవీంద్ర,ఎర్ర రాజశేఖర్,చామ రవి,మాజీ చైర్మన్ మంచాల ప్రభాకర్, అయ్యప్ప సేవకుడు కోడిత్యాల నాగరాజు,ఉపేష్ చారి,భక్తులు పాల్గొన్నారు.



టిఆర్ఎస్‌లో చేరిన తెలంగాణ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గోసంగి శీను మాదిగ. భూపాల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి.

# మూడోసారి అధికారంలోకి బిఆర్ఎస్

## చిరుమర్తి



చిట్యాల, మేజర్‌న్యూస్ : నార్కట్‌పల్లి మండలంలోని కొండలవాయి తొండ ల్వాయి, జువ్విగూడం, నెమ్మాని గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య అనంతరం మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని అన్నారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి పథకాలే బిఆర్ఎస్ ను గెలిపిస్తుందని అన్నారు. కెసిఆర్ ఆశయం చాలా గొప్పది కెసిఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ రైతుబంధు రైతు బీమా ఆసరా పెన్షన్ లాంటి పథకాలు ప్రతి ఒక్కరి ఇంట్లో ఏదో రకంగా లబ్ధి పొందిన వారు ఉన్నారు. నకిరేకల్ మరింత అభివృద్ధి చెందాలంటే మూడోసారి గెలిపించాలని కోరారు. మనం చేసిన అభివృద్ధి చెప్పి మనం ఓట్లు అడుగుతుంటే ప్రతిపక్ష పార్టీ అభ్యర్థి మోసపూరిత మాటలు చెప్పి ఓటర్ల మభ్యపెడుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ బండా నరేందర్ రెడ్డి, చెరుకు సుధాకర్, గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, స్థానిక ఎంపిపి సూది రెడ్డి నరేందర్ రెడ్డి, జువ్వ గూడం సర్పంచి ప్రేమలత నరేందర్ రెడ్డి నాయకులు శేపూరి రవీందర్, బద్దం రామిరెడ్డి, సుధాకర్ ఇతర ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# అభివృద్ధి, సంక్షేమ పథకాలే బిఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

**ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి**

**పైళ్ళ సమక్షంలో ధరావత్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో భారీ చేరికలు**





భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో, నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే బిఆర్ఎస్‌ను గెలిపిస్తాయని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఇంద్రియాల, ముగ్రి కుంట తండా, రామలింగంపల్లి, పోచంపల్లి గ్రామాల్లో కాంగ్రెస్, బిజెపి పార్టీ ల నుండి నాయకుడు ధరావత్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో 150 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ పథకాలు బిఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందని అన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ సాధించడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్‌లోకి బ్రహ్మరతం పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, బిఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాటి సుధాకర్ రెడ్డి, ఛిలువేరు బాల నరసింహ, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ రావుల శేఖర్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు సామ రవీందర్ రెడ్డి, ఎంపీటీసీ మొగిలిపాక యాదగిరి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నోముల మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ బండి కృష్ణ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు పెద్దిరెడ్డి యాదగిరి, రైతు సంఘం నాయకులు గరిసే జంగయ్య, మాజీ ఎంపీటీసీ ఎద్దునోజు రాము, యువజన విభాగం మండల అధ్యక్షుడు కలుకూరి శ్రీకాంత్, కార్యదర్శి భీమ గాని శ్రీకాంత్, బూర్రి రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పైళ్ళ గెలుపు కోసం పైళ్ళ మన్విత రెడ్డి జోరుగా ప్రచారం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : అసెంబ్లీ ఎన్నికలలో భువనగిరి నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని శుక్రవారం భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని గౌస్ కొండ గ్రామంలో పైళ్ల శేఖర్ రెడ్డి కూతురు పైళ్ళ మన్విత రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ అభివృద్ధిని గూర్చి ప్రజలకు వివరిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. మరోసారి ఆశీర్వదించి పైళ్ల శేఖర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, సర్పంచ్ ఫకీరు లావణ్య దేవేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ బాల్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు బాల్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వెల్లంకిలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని వెల్లంకి గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెల్లంకి ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని ఆయన అన్నారు. కాంగ్రెస్ అధికారంలో రానే 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో నకిరేకల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశంకు ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని, ఎంపీటీసీ సభ్యులు తిమ్మాపురం మహేందర్ రెడ్డి అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అయిటిపాముల పెద్దులు, కార్యదర్శి నిమ్మల మధు, మాజీ సర్పంచ్ పున్న నరసింహ, తాటిపాముల శేఖర్, గంజి చక్రపాణి,పోచబోయిన పరమేష్, నకిరేకంటీ స్వప్న రవీందర్, ఎడ్ల సురేందర్ రెడ్డి, పొచబోయిన నరసింహ, జంపాల అరవింద్ యూత్ నాయకుడు కోరబోయిన మధు, కిరణ్ గౌడ్, సాగర్ల సైదులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే



**- అధికారంలోకి రాగానే ఇందిరమ్మ ఇండ్లు - రెండు లక్షల ఋణ మాఫీ - దోసపహాడ్‌కి బస్సు తెస్తా**

**- అన్నారం గ్రామాన్ని ధత్తతు తీసుకుంటా - సూర్యాపేట కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్ రెడ్డి**

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, హస్తానికి ఓటు వేసి తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ రుణం తీర్చుకుందామని కాంగ్రెస్ సూర్యాపేట నియోజకవర్గ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. మండలంలోని అనాజిపురం, దోసపహడ్, నాగులపహాడ్, నారాయణగూడెం, నాగులపాటి అన్నారం, బ్రిడ్జి అన్నారం గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీ గ్రామంలో ప్రజలు భారీ ఎత్తున పాల్గొని కోలాటాలతో స్వాగతం పలికి నీరాజనం పలికారు. ప్రచారంలో భాగంగా వివిధ పార్టీల కార్యకర్తలను పార్టీ జెండాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నారాయణగూడెం గ్రామశాఖ అధ్యక్షుడు నారాయణ ప్రవీణ్ రెడ్డి గజమాలతో సత్కరించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. పార్టీలో చేరిన వారిలో నారాయణ కృష్ణరెడ్డి, కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు నకిరేకంటి యోగి, దొంగరి నాగార్జున, గొర్ల కాపర్ల సంఘం నాయకులు సౌదయ్య, తదితరులు ఉండగా, ఈ కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి సంధ్యారెడ్డి, టీపీసీసీ కార్యదర్శి తూముల భుజంగరావు, డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, మండల అధ్యక్షుడు తూముల సురేష్ రావు, మాజీ జెడ్పీటీసీ పీన్నని కోటేశ్వరరావు, మాజీ ఎంపీపీ మండలి జ్యోతి పిచ్చయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోణం వెంకన్న, గ్రామశాఖ అధ్యక్షులు నారాయణ ప్రవీణ్ రెడ్డి, ఏపూరి నగేష్, విద్యాసాగర్, ఒగ్గు దేవయ్య,దామోదర్ రెడ్డి,బొమ్మకంటి కృష్ణ, ముత్తినేని శ్రీను, నకిరేకంటి వెంకన్న(కేకే), చెరుకు ఉపేందర్, నన్నేపంగ నాగరాజు, దేవయ్య, మీసాల ప్రశాంత్, నక్క శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



